తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-10- డిసెంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 192 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమి లక్ష్యం
- పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం
- విజన్ డాక్యుమెంట్`2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్`2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ,

మిగతా 2లో



# రెండో రోజు వేల కోట్ల పెట్టుబడులు.. లక్షలాది ఉద్యోగాలకు బాట

- భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు
- రెండో రోజు పెట్టుబడుల వెల్లువ
- ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు
- ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
- సిఎం కార్యాలయం వెల్లడి



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్స 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో

మిగతా 2లో

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం



- రెండ్రోజులు పాటు అట్టహాసంగా సాగిన సదస్సు
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
- సిఎం రేంవత్‌పై ఆనంద్ మహీంద్ర ప ప్రశంసలు
- విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బిఐ గవర్నర్ దువ్వూరి

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

2లో






# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడిరచారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్‌టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం.

2లో

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ డిసెంబర్9(తెలంగాణ ముచ్చట్లు):

మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్

8లో





# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

- ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత
- ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో


న్యూఢిల్లీ డిసెంబర్9(తెలంగాణ ముచ్చట్లు):

దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు.

8లో

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
- ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్‌ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్`1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్`2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు

మిగతా 8లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

మొదటి పేజీ తరువాయి

ఈ సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్`2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యత తోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపు తో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాల కు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు. అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు `జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ జీఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.



# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం



మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడిరచారు. సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్`2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతకు అభినందనలు తెలిపారు.

'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8`9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# రెండో రోజు వేల కోట్ల పెట్టుబడులు.. లక్షలాది ఉద్యోగాలకు బాట

మొదటి పేజీ తరువాయి

పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన`అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు. వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్ప్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది.



గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్టానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ఫ్లగ్`ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ`స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ, యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు.



బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్ పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది.

సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు.

ప్రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకీ హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలిఫై 2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు.

హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.




## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్టిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ



కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.




# ఎలిఫెంట్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**మల్లాపూర్,డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి "దీక్షా విజయ్ దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ 2009లో స్వరాష్ట్రం కోసం 11రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచిన చారిత్రక విజయ దినాన్ని గుర్తుచేసుకుంటూ ఈ వేడుకలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్‌పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విజయ్ దివస్ వేడుకలలో ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

**చిల్కానగర్, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు) :**తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజమైన ఉద్యమ యోధుడు, తెలంగాణ జాతిపిత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.
చిలుకనగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో "విజయ్ దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.
తరువాత ఎమ్మెల్యే, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మరియు బీఆర్ఎస్ నాయకులు కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేసి, బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు.ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ...తెలంగాణ సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ 2009లో 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేయడం ద్వారా ఢిల్లీని కదిలించి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేశారని పేర్కొన్నారు. " తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజు" అని అన్నారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... కేసీఆర్ ఉక్కు సంకల్పం ముందుకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గాల్సి వచ్చిందని, తెలంగాణ ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగం చరిత్రలో అక్షరాలా నిలిచిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ నాయకులు, బస్తీ కాలనీ మహిళలు, ట్రాలీ ఆటో అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఒక్క ఛాన్స్ ఇస్తే రాజ్యాతండను తీర్చిదిద్దుతా

- కాంగ్రెస్ అభ్యర్థి మూడ్ వసంత
- గ్రామ మేనిఫెస్టో విడుదల చేసి మరి ప్రచారం

**ఖమ్మం బ్యూరో , డిసెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు;** సర్పంచుగా ఒక్క ఛాన్స్ ఇస్తే రాజ్యాతండ ను తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి మూడ్ వసంత తెలిపారు.ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం రాజ్యాతండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడ్ వసంత ఎన్నికల ప్రచారం చివరి రోజున గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆడబిడ్డ వివాహానికి తలంబ్రాల పట్టుచీర 5000/ రూపాయలు కానుక ఇస్తామని హామీ ఇచ్చారు. ఆడపిల్ల పుట్టిన ఇంటికి 5000 సహాయం చేస్తామని గ్రామ ప్రజలందరికీ ఉచిత మినరల్ వాటర్ ఇస్తామని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారి కోసం గ్రంథాలయం నిర్మాణం చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ప్రతి కుటుంబానికి 20 సిమెంట్ కట్టలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో దేవాలయం నిర్మాణం అన్నదాన సత్రం నిర్మాణం చేస్తామని హామీలు ఇచ్చారు.ఈ ప్రచారం కార్యక్రమంలో అభ్యర్థి భర్త మూడ్ సర్దార్ (సిద్ధు) మాజీ సర్పంచ్ మూడ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ 5వ వార్డు సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

**కాంగ్రెస్ అభ్యర్థి దిండు ధర్మేందర్**



**పెద్దమందడి,డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పంచాయతీ 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దిండు ధర్మేందర్ మంగళవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను కలుసుకున్న సందర్భంగా వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.ధర్మేందర్ మాట్లాడుతూ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల లోపాలను పూర్తిస్థాయిలో తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా పనిచేస్తానని తెలిపారు.సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్ (బ్యాట్ గుర్తు)ను గెలిపించాలని ప్రజలను కోరిన ఆయన, తనకు కేటాయించిన గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి విజయాన్ని సాధించేలా ఆశీర్వదించాల్సిందిగా కోరారు

# వందనం గ్రామ సర్పంచ్ పీఠం మాదే

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆవుల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామంలో చివరి రోజు ప్రచారం హోరెత్తింది. వందనం గ్రామంలో సిపిఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆవుల నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్పంచ్ గా మంత్రి తుమ్మల సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానని ప్రస్తుతం గ్రామ ప్రజలు అదే నమ్మకంతో మరోసారి కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని సర్పంచ్ ఎన్నికల్లో గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు మరోసారి సర్పంచ్ గా నాకు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వందనం గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతానని గ్రామంలో అన్ని రహదారులు సీసీ రహదారులుగా మారుస్తానని తెలిపారు.

# మోజర్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తా

**మోజర్ల సర్పంచ్ అభ్యర్థి మార్చ నాగరాజ్**



**పెద్దమందడి,డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అభివృద్ధి మార్గంలో కొత్త అధ్యాయాన్ని రాయాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా మార్చ నాగరాజు పోటీలో ఉన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి పంచాయతీ ఎన్నికల్లో మార్చనాగరాజు 2014 లో మోజర్ల సర్పంచిగా పెద్దమందడి మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా పని చేశారు. మార్చ నాగరాజు మోజర్ల సర్పంచిగా ఉన్న సమయంలో ఊర్లో పోచమ్మ గుడి, పెద్దమ్మ గుడి, రామలింగేశ్వర ఆలయం నందు ధ్వజస్తంభం, ఆంజనేయ స్వామి ఆలయం నందు ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఎన్నో ఏళ్ల నుంచి చేయని గ్రామ పండుగలను ఘనంగా చేయించడం జరిగింది. గ్రామం లో వీధి దీపాలను,సి సి రోడ్లను, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం జరిగింది. గ్రామంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆసరాగా 5,000 / రూపాయలు ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబానికి అండగా ఉన్నారు.నాగరాజు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అంకిత భావం తో పని చేస్తానని, పారదర్శక పాలనకు కట్టుబడి ఉంటానని ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావించి పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. శుద్ధి నీటి సరఫరా విస్తరణ డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా మెరుగు పరచడం, గ్రామ రోడ్లుసుందరీకరణ, వీధుల అభివృద్ధి వీధి దీపాల ఏర్పాటు గ్రామంలో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేర్చి గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మార్చ నాగరాజు ఉండడంతో గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం ,అభివృద్ధి ఆశలు ,ప్రజాసేవ విప్లవం ఆవిర్భవించినట్టుగా కనిపిస్తుంది. గ్రామంలో మార్చనాగరాజు గెలుపు ఖాయమని ఎన్నికలే తరువాయని ప్రజలు ఉత్సాహంతో ఉన్నారు.

# కాప్రా డివిజన్లో ఘనంగా సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు



**కాప్రా, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** కాప్రా డివిజన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు ఆధ్వర్యంలో కాప్రా తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ—సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా భారీగా వేడుకలు నిర్వహించామని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి. విఠల్ నాయక్ మాట్లాడుతూ—భారతదేశ రాజకీయాల్లో సోనియా గాంధీ తిరుగులేని నాయకురాలని, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని పదవిని త్యజించిన అరుదైన నాయకత్వం ఆమెదేనని అన్నారు. యూపీఏ అధ్యక్షురాలిగా దేశ రాజకీయాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజల మనసు చదివి రాష్ట్ర హక్కులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న "సోనియా అమ్మ"కు తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు.ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ నాయకులు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్, కే. రాజు, రిజ్వాన్ ఖాన్, సయ్యద్ మూర్తుజా, సంతోష్ చారి, నాగరాజు యాదవ్, జగదీశ్, షాబుద్దీన్, డివిజన్ వైసీసీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# మేడ్చల్ కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

## అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఐడీఓసీ సముదాయం ఆవరణలో ప్రతిష్ఠించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం, ప్రజా పాలన బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాలు ప్రజలకు మరింత సేవ అందించేలా రూపుదిద్దుకున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రత్యేకంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన ప్రజా పాలన, ప్రభుత్వ సంక్షేమం పై పాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.



# దమ్మపేటలో దారా రోహిణి గెలుపునకు కదలిరండి.!

**- టీడీపీ–సీపీఐ(ఎం)–బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థికి సంపూర్ణ మద్దతు.**

**దమ్మపేట, డిసెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** దమ్మపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడిగా బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర పిలుపునిచ్చారు. సర్పంచ్‌తో పాటు 14 వార్డుల అభ్యర్థులను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. మంగళవారం దమ్మపేటలో దివంగత నాయకుడు నాయుడు చెన్నారావు నివాసంలో జరిగిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర మాట్లాడుతూ, టీడీపీ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ కలిసి బలపరిచిన మన అభ్యర్థి దారా రోహిణికి ఉంగరం గుర్తుపై ఓట్లు సమకూర్చాలి. అత్యధిక మెజారిటీతో గెలిపించడం మనందరి బాధ్యత. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగట్టాలి. సర్పంచ్ రోహిణి తో పాటు 14 వార్డుల అభ్యర్థులన్నీ గెలిపించి దమ్మపేటను ఆదర్శ గ్రామంగా నిలపాలి అని స్పష్టంచేశారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ వలీపాషా, నాయకులు నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నార్లపాటి శ్రీను, పొదిలి కృష్ణ, దొక్కా ప్రకాశ్, వల్లూరి వెంకటేష్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, సున్నం శ్రీను, భవాని కృష్ణ, రజినీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని నాయకులు కోరారు.




# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ

## నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):**<స్వరాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసిన ధీరనారిగా, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు.సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మల్లాపూర్ డివిజన్‌లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నెమలి అనిల్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన త్యాగాలు, చూపిన సంకల్పాన్ని స్మరించుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, మహిళా విభాగం, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు భాగస్వామ్యం అయ్యారు.



# వృద్ధుల మానసిక ఆనందమే మా సేవా లక్ష్యం.!

## మెర్సీ హోమ్‌లో 15వ బెటాలియన్ సేవా కార్యక్రమం.

**సత్తుపల్లి, డిసెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి మండలం, బి గంగారం 15వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది సేవా మనసుతో మరోసారి మానవీయతను చాటుకున్నారు. కమాండెంట్ యస్. పెదబాబు సూచనలతో, అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్ యస్. శ్రీధర్ రాజా పర్యవేక్షణలో అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ కార్యక్రమంలో భాగంగా సీ కంపెనీ బృందం మంగళవారం వెంసర్‌లోని వృద్ధాశ్రమం 'మెర్సీ హోమ్'ను సందర్శించింది. వృద్ధుల్ని ఆదరాభిమానాలతో పలకరిస్తూ యస్. శ్రీధర్ రాజా వారితో మనస్ఫూర్తిగా మాట్లాడారు. అక్కడ ఉన్న పెద్దలకు పండ్లు, కూరగాయలు, సబ్బులు, దుప్పట్లు, నిత్యావసర సామాగ్రిని అందజేశారు. వృద్ధులలో ఆత్మవిశ్వాసం పెంపొందేలా, అవసరమైన వస్తువులు ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించారు. ప్రతి సంవత్సరమూ జరుగే అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్‌లో ఓ అనాథాశ్రమం లేదా వృద్ధాశ్రమాన్ని సందర్శించి సహాయం చేయడం 15వ బెటాలియన్ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని సేవా కార్యక్రమాన్ని సాఫల్యవంతం చేశారు.






# కేసీఆర్ దీక్ష దినోత్సవం.. సత్తుపల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**తెలంగాణ తల్లికి పాలాభిషేకం**
**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**

**సత్తుపల్లి, డిసెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక పట్టణంలో తెలంగాణ సాధనకు అంకితభావంతో పోరాడిన కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్ష విజయాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ శ్రేణులు విశేషంగా సంబరాలు జరిపారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో కేసీఆర్ దీక్ష తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ప్రేరణనిస్తూనే ఉంటుంది అని అన్నారు. తెలంగాణ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. పాలాభిషేకం అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏకతా, సంకల్పానికి ప్రతీకగా గులాబీ బెలూన్లను ఆకాశంలోకి వదిలారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, టౌన్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చేరి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. పట్టణం మొత్తం పండుగ శోభను సంతరించుకుంది.




# టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా జి. వేణు గౌడ్ నియామకం

**మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జి. వేణు గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ అంబేద్కర్ భవనంలో మేడ్చల్ జిల్లా ఈడబ్ల్యూజేఎఫ్ మూడో మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జి. వేణు గౌడ్‌ను నియమించారు. తరువాత జరిగిన సభలో మాట్లాడుతూ వేణు గౌడ్— "అనుక్షణం ప్రజలకు, జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను" అని తెలిపారు. త్వరలో ఎల్బీనగర్ జోనల్ కమిటీ, ఘట్కేసర్, పోచారం కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కల్పించడంలో, హెల్త్ కార్డులు అందించే విషయంలో కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల అభివృద్ధికై నిరంతరం పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జి. వేణు గౌడ్, కార్తీక్, తాల్క రాములు, భాగ్య, స్వప్న, జహీరుద్దీన్, బొడ్డు నర్సింగరావు, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కమిటీ సభ్యులకు సన్మానం ప్రశంస పత్రాలు

**కాప్రా, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు)** : ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 10న జరుపుకునే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ, మల్కాజ్గిరి పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం కాప్రా పరిధిలోని హ్యూమన్ రైట్స్ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించారు.1948లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆమోదించిన సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యుడిహెచ్ఆర్)ను స్మరించుకుంటూ, ప్రతి వ్యక్తికి గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందేలా పనిచేయడం తమ ధ్యేయమని ఈ సందర్భంగా పాల్గొన్న వారు పేర్కొన్నారు.కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షురాలు డా. ఆర్.వి. లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మానవ హక్కుల ప్రాధాన్యంపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. హ్యూమన్ రైట్స్ పరిరక్షణలో సేవలందిస్తున్న కమిటీ సభ్యులను ప్రశంసిస్తూ వారికి ప్రశంస పత్రములను అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రసిడెంట్ వెంకటేష్ చారి, ఉప్పల్ నియోజకవర్గ ప్రసిడెంట్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు రమేష్, మంజుల, ఆకుల పద్మావతి, మంగమ్మ, నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.






# హెచ్ఎంటి నగర్ లో కూలిపోయిన మ్యాన్‌హోల్ రిపేర్ పనులు ప్రారంభం

**నాచారం, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోహెచ్ఎంటి నగర్ కాలనీకి జలమండలి వారు భారీగా మంచినీరు బల్క్ సప్లై అందించడంతో కాలనీలోని అనేక ప్రాంతాల్లో మురుగునీటి మ్యాన్ హోల్‌లు కూలిపోయినప్పటికీ వాటి మరమ్మతులపై జలమండలి నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానికులు ఆరోపించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ప్రత్యేక చొరవతో ప్రస్తుతం మురుగునీటి పైప్‌లైన్ల శుభ్రపరిచే పనులు జరుగుతున్నాయి. హెచ్ఎంటి నగర్ వీధి నెంబర్ 7లో దీర్ఘకాలంగా కూలిపోయిన మ్యాన్ హోల్ కారణంగా వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో, కార్పొరేటర్ జలమండలి అధికారులతో మాట్లాడి కొత్త మ్యాన్ హోల్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాస్కర్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కిరణ్, బారాస నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.



# సోలిపూర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిసింధుజా రెడ్డి**

**పెద్దమందడి,డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** సోలిపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీనేటి సింధుజా రెడ్డి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. కత్తెర గుర్తుకు ఓటు వేస్తే, లూటీ చేయడం కాకుండా గ్రామానికి బ్యూటీ చేస్తానని అన్నారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మంగళవారం ఖిల్లా గణపురం మండలంలోని సోలిపూర్‌లో సింధుజా రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధుజా రెడ్డి మాట్లాడుతూ..నా గెలుపుతో గ్రామ ప్రజలకు అన్ని వేళలు అందుబాటులో ఉంటాను. ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో సోలిపూర్ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడతాను అని తెలిపారు.సోలిపూర్‌ను మండల కేంద్రంగా సాధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, ఇళ్ల లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ వ్యవస్థలో అధికారం పొందిన ఓ నాయకుడు డబల్ బెడ్‌రూం ఇండ్ల పేరిట ఇసుక అమ్మకాలు చేసి, అవినీతితో మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించిన విషయం తీవ్రంగా విమర్శించారు.ప్రజాప్రతినిధులుగా ఎన్నికై హైదరాబాద్‌లో నివాసం ఉండేవారు, గ్రామానికి దూరమయ్యారు. కానీ నేను గ్రామంలోనే ఉంటూ వ్యాపారం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటాను. నా పిల్లలు హైదరాబాద్‌లో చదువుతుండడంతో వారిని చూసేందుకు 15 రోజులకు ఒకసారి మాత్రమే వెళ్తాను అని స్పష్టం చేశారు.సోలిపూర్ ప్రజల ఆశీర్వాదంతో తన గెలుపు ఖాయమని తీనేటి సింధుజా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఖమ్మం జిల్లా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

**ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా టి.ఎస్. చక్రవర్తి**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూ.జే.ఎఫ్) ఖమ్మం జిల్లా అడ్‌హాక్ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కోణార్క్ హోటల్‌లో నిర్వహించిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి. సాదిక్ పాషా తదితరుల సమక్షంలో కమిటీ ఎన్నిక కాగా, మంగళ వారం ఈ కమిటీని ప్రకటించారు.

ఖమ్మం జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా టి. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్ లను నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. గోపాల్, పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా సహకారంతో జిల్లా స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తుందని వెల్లడించారు.





జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏర్పడిందని మామిడి సోమయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్ కూడా టి.డబ్ల్యూ. జే. ఎఫ్ నేనని అని ఆయన గుర్తు చేశారు. ఫెడరేషన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని, పూర్తిస్థాయి స్వతంత్రంగా జర్నలిస్టుల పక్షాన పనిచేసే స్వతంత్ర సంఘమని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది కావాలని ఈ సంఘాన్ని పార్టీ సంఘం లేదా పత్రిక సంఘంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు ఎవ్వరూ నమ్మవద్దని ఆయన కోరారు.జర్నలిస్టుల సమస్యలపై ధైర్యంగా పోరాడే వేదికగా టి.డబ్ల్యూ. జే.ఎఫ్ నిలుస్తుందని తెలిపారు.

ఖమ్మం జిల్లా ఫెడరేషన్‌లో ఇప్పటికే ఉన్న పాత సభ్యులతో పాటు, కొత్తగా చేరేందుకు ముందుకు వచ్చే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను కూడా సభ్యులుగా చేర్చుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.





# ప్రజల సమస్యలను పరిష్కరించే వారిని గెలిపించండి

**వెల్టూర్ 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కండి అనిత**

**పెద్దమందడి,డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ 9వ వార్డులో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేసిన స్వతంత్ర అభ్యర్థి బండి అనిత. వెల్టూర్ గ్రామం 9వ వార్డులో సర్పంచ్ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి బండి అనిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికుల సమస్యలను తెలుసుకుంటూ, తమ అభ్యర్థిత్వానికి మద్దతు తెలపాలని కోరారు. గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార సమయంలో కాలనీలో ఉన్న సమస్యలను నివాసితులు బండి అనిత దృష్టికి తీసుకువచ్చారు. రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రజలు తమ అభ్యంతరాలను తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే ఈ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఇంటింటి ప్రచారంలో స్థానిక మహిళలు, యువత, వృద్ధులు పలువురితో సమూలంగా మాట్లాడిన బండి అనిత, ప్రజల అభిలాషలు, అవసరాలను గుర్తించి పని చేస్తానని తెలిపారు. ప్రజాసేవే తన ధ్యేయమని, కాలనీ అభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానని వెల్లడించారు. ప్రజల గొంతు నొక్కే వారిని కాకుండా.. ప్రజల సమస్యలను పరిష్కరించే వారిని గెలిపించండి ఆమె ప్రజలను కోరారు. ప్రచారానికి కాలనీలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఈ ఆశీర్వాదం తనకు మరింత బలం ఇస్తుందని అభ్యర్థి పేర్కొన్నారు. మంచి పాలన, పారదర్శకత, సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని ఆమె భావించారు.వార్డు అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రజలు ఆశించిన విధంగానే సేవలు అందిస్తానని బండి అనిత తెలిపారు.





# అభివృద్ధిపై నమ్మకం ఉంచి.. వ్యక్తిత్వాన్ని గమనించి గెలిపించండి...

**తల్లాడ మేజర్ పంచాయతీ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)..**

**ఖమ్మం బ్యూరో ,డిసెంబర్ 9(తెలంగాణ ముచ్చట్లు):** తల్లాడ: ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే తల్లాడ మేజర్ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని టీడీపి, మద్దతు తెలిపిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం తల్లాడ, ఎన్టీఆర్ కాలనీలో దాదాపు 150 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. తల్లాడ లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, కోతులు, కుక్కలు బెడద వంటి సమస్యలు పరిష్కరించి తల్లాడ మేజర్ పంచాయతీకి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. తల్లాడ మేజర్ పంచాయతీ రిజర్వేషన్ జనరల్ అయినా బీసీ వర్గానికి చెందిన తనకి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారం, టీడీపీ, బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని అభివృద్ధి పై నమ్మకం ఉంచి, వ్యక్తిత్వాన్ని గమనించి తనని సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరాజు, బీఆర్ఎస్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, జి.వి. ఆర్, గుంటుపల్లి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి కస్తూరి రాజు టిడిపి, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ రోజున వేతనముతో కూడిన సెలవు..

**కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్- 09(తెలంగాణ ముచ్చట్లు):** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీసీఎల్) కె. విజయభాస్కర్ రెడ్డి మంగళవారం కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎన్నికలు జరుగుతున్న పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఆఫీసులు, షాపులు, వాణిజ్య సంస్థలు, ఇతర పరిశ్రమల యజమానులు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవుతోపాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీన తొలి దశ ఎన్నికలు జరుగుతున్న కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో విధిగా ఆయా సంస్థల నిర్వాహకులు తమ కార్మికులకు, సిబ్బందికి సెలవు ఇవ్వాలని డీసీఎల్ సూచించారు. అదేవిధంగా 14వ తేదీన రెండో దశ ఎన్నికలు జరగనున్న కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని సంస్థలు కూడా తమ వద్ద పనిచేసేవారికి సెలవు ఇచ్చే అంశాన్ని విధిగా పాటించాలన్నారు. ఇక 17వ తేదీన తుది దశ ఎన్నికలు జరగనున్న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, సింగరేణి(కారేపల్లి) మండలాల్లోని వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు సెలవు ఇచ్చి వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులకు ఏ విధంగానూ జీతం కట్ చేయరాదని డీసీఎల్ విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, తెలంగాణా షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని అన్నారు. కార్మికుల, ఉద్యోగుల ఓటు హక్కు వినియోగానికి ఆటంకం కలిగించినా, సెలవు, సమయం ఇవ్వకపోయినా తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఈ అంశంలో ఫిర్యాదులు అందితే సంబంధిత సంస్థపై, పరిశ్రమపై, షాపుపై చట్టప్రకారం చర్యలు తప్పవని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె .విజయభాస్కర్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# గ్లోబల్ సమ్మిట్ భద్రతపై డిజిపి శివధర్ రెడ్డి పర్యవేక్షణ

**హైదరాబాద్, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ కోసం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డిజిపి) బి. శివధర్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిశితంగా పర్యవేక్షించారు. సమ్మిట్ వేదిక సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, రాచకొండ సిపి తో కలిసి డిజిపి సందర్శించారు. డిజిపి సమ్మిట్ వేదిక మరియు పరిసర ప్రాంతాల్లో అమలులో ఉన్న భద్రతా చర్యలను, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, సీసీటీవీ మానిటరింగ్ వంటి అంశాలను పరిశీలించారు. మొత్తం భద్రతా బందోబస్తులో సుమారు 6,000 మందికి పైగా పోలీసు సిబ్బంది భాగస్వామ్యమయ్యారు. వారిని పూర్ణ అప్రమత్తతతో, సమన్వయంతో విధులు నిర్వర్తించమని డిజిపి సూచించారు. ఇటీవల గ్రూప్1 ద్వారా డీఎస్పీలుగా ఎంపికైన 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలను వివిధ కీలక బాధ్యతలలో నియమించగా, వీరిలో 30 మంది దేశ, విదేశాల నుండి వచ్చే ప్రముఖ ప్రతినిధులకు లైజాన్ ఆఫీసర్లుగా కేటాయించబడ్డారు. మిగతా యువ డీఎస్పీలు గ్లోబల్ సమ్మిట్ వేదికలో ఇతర కీలక పోస్టింగ్‌లలో విధులు నిర్వహిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రానికి తాజాగా కేటాయించబడిన నలుగురు ఐపీఎస్ అధికారులకు కూడా భద్రతా ఏర్పాట్లలో ముఖ్య బాధ్యతలు అప్పగించడం జరిగింది. భద్రతా పర్యవేక్షణలో ముగ్గురు అడిషనల్ డిజిపిలు, ఐదుగురు ఐజిపిలు, పది మంది ఐపీఎస్ అధికారులు ఉన్నత స్థాయి పర్యవేక్షణను చేపట్టారు.

డిజిపి మాట్లాడుతూ, ప్రతి అధికారికి మరియు సిబ్బందికి పూర్తిగా అప్రమత్తత, సమన్వయం అవసరం ఉన్నందున విధులు సమగ్రంగా నిర్వహించాలనీ, భద్రతా ఏర్పాట్లపై వ్యక్తిగతంగా ఆరా తీశారు.




# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**తక్కువ డబ్బులతో ఎక్కువ బీమా**
**పోస్టల్ అవగాహన సదస్సులో**
**సూపరింటెండెంట్ వీరభద్రస్వామి**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామా పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ అవగాహన సదస్సులో వీరభద్రస్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్, ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలా శాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సుఖన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పది మంది ఇన్సూరెన్స్ పాలసిలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఖమ్మం మేనేజర్ రాజేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





# పోలీసు పహారాలో గ్లోబల్ సమ్మిట్

**ఆకట్టుకున్న పోలీసు స్టాల్**

**హైదరాబాద్: డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలోని అంతర్జాతీయ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమ్మిట్‌కు విదేశీ ప్రముఖులు, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు హాజరయ్యే నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకుండా అడుగడుగునా పోలీసు పహారా మోహరించారు.ఈ బందోబస్తులో కింది స్థాయి సిబ్బంది నుంచి ఐపీఎస్ స్థాయి అధికారుల వరకు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉన్నారు. సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ ఏర్పాటుచేసి వెయ్యికి పైగా సీసీ కెమెరాల సహాయంతో ప్రతి కదలికను రియల్ టైమ్‌లో గమనిస్తున్నారు.

**శంషాబాద్ టూ ఫ్యూచర్ సిటీ**

అంతర్జాతీయ సదస్సు నేపథ్యంలో పోలీసులు నెల రోజులుగా సమ్మిట్ ప్రాంగణంలో మకాం వేసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రాంతంలో నిరంతరం తనిఖీలు నిర్వహించాయి. ఈ ఏర్పాట్లను డీజీపి శివధర్ రెడ్డి సహా సీనియర్ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిన్నటి రోజు పలువురు ప్రముఖులు శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన అనంతరం రోడ్డు మార్గాన ఫ్యూచర్ సిటీకి చేరుకోగా, వారి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు ప్రత్యేక వాహన బందోబస్తు చేపట్టారు.

**ఆకట్టుకున్న పోలీసు స్టాల్**

సమ్మిట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీసు స్టాల్ విదేశీయులను విశేషంగా ఆకట్టుకుంది. సైబర్ సెక్యూరిటీ, మహిళా భద్రతా విభాగం సాధించిన విజయాలను ఆంగ్ల కరపత్రాల రూపంలో వివరించడంతో పాటు ప్రదర్శించారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు రోడ్డు మార్గంలో సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేనివారికి అవగాహన కల్పించారు.






# గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసింది

**బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి**
**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**పెద్దమందడి,డిసెంబర్09( తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగత్ పల్లి, మనిగిల్ల, పెద్దమందడి, అల్వాల, అమ్మపల్లి, మోజర్ల, వెల్టూరు తదితర గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్వాతి, రాజ మహేందర్ రెడ్డి, విట్ట విజయనిర్మల శ్రీనివాస్ రెడ్డి, కొత్త కాపు నరసింహారెడ్డి, దండు అశోక్ (చిట్టీ ) ల తరుపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... పెద్దమందడి రైతాంగాన్ని ఆదుకోవాలని బుద్ధారం బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగు నీరు అందించామని కానీ నీటి సరఫరా సకాలములో అందడం లేదని యాసంగి వచ్చే వరకు చెరువు ఎండిపోతుందని నిపుణుల ద్వారా అంచనా వేయించి శంకర సముద్రం నుండి ఎత్తిపోతల పథకం రూపొందించి రైతుల కష్టాలు తీర్చాలని భావించామని కానీ అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం వల్ల సాధ్యం కాలేదని అయినా పెద్దమందడి సర్పంచుగా స్వాతి హరికుమార్ రెడ్డిని గెలిపిస్తే ఎత్తి పోతల పథకం సాధిస్తానని రైతాంగ వెతలు తీరుస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారని నమ్మవద్దని మాకు ఓటు వేయకపోతే అభివృద్ధి ఆగిపోతుందని బెదిరిస్తున్నారని, రెండేండ్లు ఏమి పీకలేనివారు ఇప్పుడు ఏమి అభివృద్ధి చేస్తారని నిలదీయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని రేవంత్ రెడ్డి వల్ల ఏమి కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఆరు గ్యారంటీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలకు శూన్యహస్తం చూపిందని ఎద్దేవ చేశారు. రైతులకు రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిందని, బోనస్ నేటికి 1154కోట్లు రైతులకు బకాయి పడ్డదని రైతు రుణ మాఫీకి దిక్కు లేదని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ 46వేల చెరువులు దురాస్తు చేసి,10వేల కోట్లు కరెంటుకు కేటాయించి వ్యవసాయాన్ని పండుగలా చేసి 50లక్షల కోట్ల సంపద సృష్టించారని కొనియాడారు. రేవంత్ రెడ్డి వచ్చిన రెండేండ్లలో 2లక్షల 60వేల కోట్లు అప్పు చేసి ఏమి ఎలగబెట్టారని దుయ్యబట్టారు. ఇక్కడి నాయకులు సొంత మండలం అని చెప్పి 10ఏండ్లలో చేయని అభివృద్ధి 2ఏండ్లలో చేస్తామని ఒక్క తట్టమట్టి కూడా తీయలేదని అడ్డం పొడుగు మాట్లాడడం తప్పా చేసింది ఏమి లేదని హేళన చేశారు. నియోజకవర్గంలో జిల్లా కలెక్టరేట్ తేవడం ద్వారా పరిపాలన సౌలభ్యం జరిగిందని మాతా శిశు సంరక్షణ కేంద్రం ద్వారా వేలాది మంది పురుడుపోసుకొని రూపాయి ఖర్చు లేకుండా కెసిఆర్ కిట్టుతో సంతోషంగా ఇంటికి వెళ్ళేవారని నేడు వసతులు లేక ప్రైవేటు ఆసుపత్రులు ఆశ్రయించి నిలువు దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసింది. గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కోసం కొత్తగా కార్మికులను నియమించి, కొత్త ట్రాక్టర్, ట్రాలీ ఏర్పాటు చేసి చెత్త సేకరించి పరిశుభ్రంగా ఉంచామని పచ్చదనం కోసం మొక్కలు నాటి పార్కులు ఏర్పాటు చేశామని, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేశామని పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొన్నదని అన్నారు. కార్మికులకు జీతాలు లేక, ట్రాక్టరుకు డీజిల్ పోసే దిక్కు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని ఘాటుగా విమర్శించారు. హామీలు అమలు చేయాలని గల్లా పట్టి నిలదీయండి. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు రూ.2500/, ఆసరా పింఛన్లు రూ.4,000/, తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు రైతు భరోసా,ధాన్యానికి బోనస్, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, కెసిఆర్ కిట్టు, కంటివెలుగు పథకాలు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ సుపరిపాలన, గ్రామాల అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, జగదీశ్వర్ రెడ్డి,పలుస రమేష్ గౌడ్, టీ.సేనా పతి, అల్వాల జగన్మోహన్ రెడ్డి, చిన్న వెంకటరెడ్డి, అమ్మపల్లి విట్టా శ్రీనివాస్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, పెద్దమందడి జెడ్పిటిసి కే.రఘుపతి రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, చిత్తూరు కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, అరీఫ్, మంద రాము, అనిపాటి రాము,అలీమ్, పంతుల శివ రెడ్డి, చిన్న బండలయ్య,నత్తి చంద్రయ్య వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వెల్టూర్ 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరు స్వాతి ఇంటింటి ప్రచారం

**పెద్దమందడి,డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ 7వ వార్డులో స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరు స్వాతి ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రచారంలో మద్దూరు స్వాతి, వాడుకలో ఉన్న రహదారులు, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి సరఫరా, వీధి దీపాల లోపాలు వంటి అంశాలను గుర్తించారు. వీటిని దశలవారీగా పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని అభ్యర్థి తెలిపారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, వార్డు అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవలో ప్రత్యేక కృషి చేస్తానని మద్దూరు స్వాతి తెలిపారు. మహిళలు, యువత, వృద్ధులు తదితరుల నుంచి మంచి స్పందన లభించిందని, ఈ ఆశీర్వాదం తనకు మరింత శక్తి ఇస్తుందని ఆమె చెప్పారు.వెల్టూర్ 7వ వార్డులో మద్దూరు స్వాతి ఇంటింటి ప్రచారం ద్వారా ఎన్నికల వాతావరణం వేగవంతమవుతోంది. ప్రజలు అభ్యర్థిపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, వార్డు అభివృద్ధికి మద్దతు తెలుపుతున్నారు.




## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో విద్యార్థినికి సైకిల్ వితరణ..

**ఖమ్మం బ్యూరో ,డిసెంబర్ 9(తెలంగాణ ముచ్చట్లు):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా లయన్ పుల్లారావు లయన్ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వైరా కి చెందిన ఎం. హేమశ్రీ కు సైకిల్ ను అందించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమము లో లయన్ లగడపాటి ప్రభాకరరావు జిల్లా మార్కెటింగ్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదుకోవటం గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజన్ కో ఆర్డినేటర్ లయన్ శ్యాం బాబు ఉండ్రు, డిసి లయన్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, మరియు ట్రెజరర్ గంగవరపు కిషన్ రాయ్, సెక్రటరీ వుయ్యూరు రామకృష్ణ కె గోపి,లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య కలకలం



**కుషాయిగూడ, డిసెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్‌పురిలో సోమవారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ (35) కుటుంబ సంబంధిత సమస్యల నేపథ్యంలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది.ప్రాథమిక సమాచారం మేరకు——అతను సోమవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో తీవ్ర మనస్తాపానికి గురై జీవితాన్ని ముగించుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి భోజన సమయానికి బయటకు రానట్టుగా గమనించిన కుటుంబ సభ్యులు అనుమానంతో గది తలుపు తొలిచే ప్రయత్నం చేసినటుగా తెలుస్తోంది. తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లి చూస్తే శ్రవణ్ అచేతన స్థితిలో కనిపించడంతో అతన్ని అత్యవసరంగా సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు అప్పటికే మరణించినట్టు ధృవీకరించారు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలం, వ్యక్తిగత కారణాలు వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది.ఈ ఘటనతో స్థానిక ప్రాంతంలో విషాదం నెలకొంది. కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇయ్యండి..

**అభివృద్ధి చేసి చూపిస్తా..**
**సర్పంచ్ అభ్యర్థి కోడూరు ఉమాదేవి**



**ఖమ్మం బ్యూరో , డిసెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు;** గొల్లగూడెం ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేయుచున్న ఉమాదేవి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా అభ్యర్థి ఉమాదేవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని, మీరు వేసే ప్రతి ఓటు నాకు చాలా అమూల్యమైనదిగా భావిస్తానని నా మీద మీరు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కచ్చితంగా నెరవేరుస్తానని, అన్నివేళలా గ్రామ అభివృద్ధికై పాటుపడతానని మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఓటర్లను అభ్యర్థించడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమంలో బీసీ నాయకులు కోడూరు వీర కృష్ణ, ఇసనపెల్లి వీరయ్య, ఇస్నెపల్లి శ్రీనివాసరావు, ఎలా సాగరం శ్రీను, ఇలా సాగరం వెంకటరావు, బొగ్గుల పుల్లారెడ్డి, కోడూరు సత్యనారాయణ, బొడ్డు కృష్ణ, బొడ్డు శీను,ఇసనేపల్లి అశోక్, లక్ష్మణ్, నరసింహారావు, దేవదానం, తోటపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్-09(తెలంగాణ ముచ్చట్లు):** కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత, కొత్త తేడా లేదు... అందరినీ కలుపుకుపోతాం




- రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం
- పనిచేసే వారందరికీ పార్టీలో సముచిత స్థానం
- ఖమ్మం ప్రెస్ క్లబ్ 'మీట్ ది ప్రెస్' లో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 9, (తెలంగాణ ముచ్చట్లు):** పాత కొత్త అనేది ఏమీ లేదు. పార్టీలో ఉన్న వారందరినీ కలుపుకు పోతాం. సమన్వయంతో పని చేస్తాం. రాబోయే కాలంలో ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మహోన్నత శక్తిగా తయారు చేస్తామని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ' మీట్ ద ప్రెస్ ' కార్యక్రమంలో దీపక్ చౌదరి పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మీ వ్యూహం ఏమిటి..?

కాంగ్రెస్ నాయకులందరినీ కలుపుకుపోయి సమన్వయంతో పని చేస్తా. ఇప్పటికే నేను సిటీ అధ్యక్షులుగా నియమితులైన దగ్గర నుండి నగరంలో పాతతరం కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను, కొత్తతరం నాయకులను అందరినీ కలుస్తూ పార్టీ ఎదుగుదల గురించి చర్చించడం జరిగింది. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకుపోతాం.... రాపోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 100% ఫలితాలను సాధిస్తాం.

ఖమ్మం నగర పరిధిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కి చర్యలు..?

ఇది నా పరిధిలోనిది కాదు అయినా పార్టీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను.

నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది ఎలా అధిగమిస్తారు..?

ఇది కూడా నా పరిధిలోనిది కాదు పెరుగుతున్న జనాభా నేపధ్యంలో ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతోంది. ఈ సమస్యను కూడా ఇటు అధికారులు అటు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా.

ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి..? ఇంకా కొంతమంది అర్హులకు ఇండ్లు రాలేదు. దీనిపై మీ కామెంట్..?

ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారనేది అవాస్తవం. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. ఇది ఒక విడతతో ఆగే పథకం కాదు. ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనేది గొప్ప సంకల్పంతో పని చేస్తోంది. కావున అర్హులైన పేదలందరికీ ఇండ్లు వస్తాయి. ఆందోళన చెందవద్దు.

ఖమ్మం నగరంలోని దేవాలయ కమిటీలలో అధికార పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు ఇస్తారా..? లేదా అనాదిగా దేవాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రాముఖ్యతను ఇస్తారా..?

ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు కసరత్తు చేస్తోంది.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. తప్పకుండా పని చేసే వారికి న్యాయం జరుగుతుంది.

నగర కమిటీ పూర్తిస్థాయి నియామకం ఎప్పుడూ ఉంటుంది..?

నేనింకా ప్రమాణ స్వీకారమే చేయలేదు. అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. రఘునాధపాలెం మండలంలో ప్రచారం చేస్తున్నాను... త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

నగర అభివృద్ధిపై మీ అభిప్రాయం. వచ్చే ఎన్నికల్లో ఎన్ని డివిజన్లు గెలుస్తారు..?

ఖమ్మం నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. ఖమ్మానికి మణిహారం తీగల వంతెన, పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, మెడికల్ కాలేజ్ నూతన భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రాష్ట్రానికే ఆదర్శంగా దేశములో రెండోదిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పనులు నగరంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా కోసం పనులు జరుగుతున్నాయి. ఇంకా రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. దీంతో తప్పకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం.

గత కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కొంత గలాటా జరిగింది. ముందు గెలిచినట్టు ప్రకటించినప్పటికీ కొన్ని అవాంతరాల తదనంతరం ఓడిపోయినట్టు ప్రకటించారు. అందులో మీరు కూడా ఉన్నారు. దీనిపై మీ కామెంట్..?

జరిగిపోయిన వాటి గురించి చర్చ అవసరం లేదు. మా ప్రభుత్వ హాయాంలో అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది.

మీ గురించి చెప్పండి..?

నేను ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘంలో తొలుత చేరాను. నాదెండ్ల భాస్కరరావు పని చేస్తున్న సమయంలో పార్టీలో చేరాను. 2003 ఖమ్మం టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా, 2016లో కార్పొరేటర్ గా ఎన్నికయ్యాను. 2019లో ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏఐసీసీ నియమించింది. 2025లో కార్పొరేషన్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యాను. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడిగాను. జిల్లాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు. ఏ పదవి అనేది ముఖ్యం కాదు. అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తే తప్పకుండా పార్టీ గుర్తిస్తుంది.

ఈ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజేయూ) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, యూనియన్ జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్ జనార్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ -09(తెలంగాణ ముచ్చట్లు):** పంచాయతీ ఎన్నికలను పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు.

చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాద్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్,సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కరరెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి

' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడిరచారు. భారతదేశం ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు



పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడిరచారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026`29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ అపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.



# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

మొదటి పేజీ తరువాయి

తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ఫ్లైట్లను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడిరచారు. అయితే..సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్యస్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడిరచారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేష



నల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ఎల్కతుర్తి మండలంలో సర్పంచ్ ఎలక్షన్స్ ఎమ్మెల్యే స్థాయిలో హోరాహోరీ

- గ్రామాల్లో పండుగ వాతావరణం
- ప్రజల్లో ఉత్కంఠ, అభ్యర్థుల్లో టెన్షన్

**ఎల్కతుర్తి, డిసెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):**

ఎల్కతుర్తి మండలంలో సర్పంచ్ ఎన్నికలు ఈసారి ఎమ్మెల్యే ఎన్నికలను తలపించేంతగా హోరాహోరీగా మారాయి. ప్రచారానికి మంగళవారం చివరి రోజు కావడంతో మండలం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రతి వీధి, ప్రతి చౌరస్తా, ప్రతి చెరువు గట్టు వద్ద రాజకీయ చర్చలు దద్దరిల్లాయి.

పోటీ అభ్యర్థులు భారీ ర్యాలీలు, డోర్ టు డోర్ ప్రచారం, చిన్న సభలు, సిట్టింగ్లతో ఊపందించి తమ బలం ప్రదర్శించారు. ఓటర్లను ఆకర్షించేందుకు వినూత్న పద్ధతులు అవలంభిస్తూనే కొందరు కాస్ట్లీ గిఫ్టులు, మందు బాగులు వంటి ప్రలోభాలను కూడా ఇస్తున్నట్లు గ్రామాల్లో చర్చ జరిగింది. మంగళవారం సాయంత్రం వైన్స్ మూసి వేయడంతో గ్రామాల్లో సిట్టింగ్లు మరింత వేడెక్కాయి.

ఎవరికి గెలుపు దక్కబోతుందో అంచనా వేయలేని స్థాయిలో పోటీ సాగుతుండటంతో అభ్యర్థుల శిబిరాల్లో ఆందోళన వెల్లువె



త్తుతోంది. "ప్రజలు ఏం ఆలోచిస్తున్నారు... ఎవరు ముందున్నారు?" అనే సందేహాలతో పోటీదారులు గడగడలాడుతున్నారు. "ఏ అభ్యర్థి కనబడితే అతడికే ఓటు వేస్తున్నట్టుంది... ప్రజల అభిప్రాయం అర్థం కావడం కష్టంగా మారింది" అని గ్రామాల్లో వినిపిస్తున్న అభిప్రాయాలు ఎన్నికల వేడిని మరింత పెంచాయి.



బావిలకాడ చౌరస్తా, గ్రామపంచాయతీ కట్టడాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా చేరి ఒకే ప్రశ్న అడుగుతున్నారు
"ఈసారి సర్పంచ్ ఎవరు?"
ఎన్నడూలేని విధంగా హోరాహోరీ పోటీ నెలకొనడంతో సాధారణ ప్రజల్లోనూ భారీ ఉత్కంఠ కనిపిస్తోంది. ఈ ఎలక్షన్స్ కోసం మండలంలోని ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. పోలింగ్ రోజునే అసలు శక్తి ఎవరిదో, సర్పంచ్ కుర్చీ ఎవరికో తేలనుంది. ఎల్కతుర్తి మండలంలోని గ్రామ ప్రజలు ఈ ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోటీ ఎంతో కఠినంగా మారడంతో ప్రజల్లో ఆసక్తి ఎన్నో రెట్లు పెరిగింది.

మండలం మొత్తం ఇప్పుడు ఒక్క ప్రశ్నతోనే మార్మోగుతోంది ——ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్, కేశవపూర్, జిలుగుల, తిమ్మాపూర్, దామెర, వల్లభాపూర్ , బావుపేట, సూరారం, ఎల్కతుర్తి, ఇంద్రనగర్ ,చింతలపల్లి, "సర్పంచ్ గద్దె ఎవరికి?" దక్కుతుందని ఎల్కతుర్తి మండలం లోని వివిధ గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సీజేఐ మీద షూ విసిరిన లాయర్‌కు చెప్పు దెబ్బ

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి (CJI) బీఆర్ గవాయ్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు సస్పెండ్ అయిన న్యాయవాది రాకేష్ కిషోర్‌కు పరాభవం ఎదురైంది. బుధవారం ఢిల్లీలోని కర్కర్దూమా కోర్టు వద్ద దాదాపు 100-150 మంది వ్యక్తుల బృందం తనపై చెప్పులతో దాడి చేసిందని ఆరోపించారు.

రాకేష్ కిషోర్‌పై కొంతమంది చేతులు ఎత్తుతున్నట్లు చూపించే వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో న్యాయవాది కొంతమందితో వాదిస్తున్నట్లు కనిపిస్తోంది, కొందరు అతనిని దాడుల నుంచి తప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు చూడవచ్చు. ఈ సంఘటనపై పోలీసులు ఇంకా ఎటువంటి ప్రకటన



విడుదల చేయలేదు.


ఆ వ్యక్తులు నన్ను కొడుతున్నప్పుడు, వారు ఎందుకు అలా చేస్తున్నారని నేను వారిని అడిగాను. అప్పటి సీజేఐ గవాయ్‌తో జరిగిన సంఘటన కారణంగానే అలా చేసినట్లు వారు సమాధానం ఇచ్చారు. అయితే గవాయ్ సనాతన ధర్మాన్ని కూడా అవమానించారని రాకేష్ కిషోర్ పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే సిగాచీ పేలుడు

**హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):**

సిగాచీ పేలుడు ఘటనకు ఒకరోజులో జరిగిన లోపం కారణం కాదని.. కొంత కాలంగా అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యమే ప్రధాన కారణమని హైకోర్టు వ్యాఖ్యానించింది. కార్మిక, పరిశ్రమలు, పర్యావరణ శాఖలు ఎవరి పని వారు చేయలేదని అభిప్రాయపడింది. సరైన సమయంలో తనిఖీలు నిర్వహించి ఉంటే 54 మంది ప్రాణాలు పోయేవి కాదంది.

పరిమితికి మించి పేలుడు పదార్థాలున్నా పట్టించుకోలేదని, 90 మంది పనిచేయాల్సిన చోట సగం మందే విధులు నిర్వహిస్తున్నారని పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన అధికారులపై వేటు వేస్తేగానీ మిగతా వారు దారిలోకి వచ్చేలా లేరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు అధికారి చెప్పిన వివరాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. రెండు వారాలు సమయం ఇస్తున్నామని, పూర్తి వివరా లతో సమాధానం చెప్పేందుకు సిద్ధమై రావాలని ఆదేశించింది. తదుపరి



విచారణ డిసెంబర్ 30కి వాయిదా వేసింది. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామి కవాడలోని సిగాచీ పరిశ్రమలో జూన్ 30న సంభవించిన పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందగా, 8 మంది ఆచూకీ ఇంకా లభించాల్సి ఉందంటూ హైదరాబాద్‌కు చెందిన రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియు ద్దీన్ ధర్మాసనం మంగళవారం విచారించింది. దర్యాప్తు అధికారులు హాజరుకావాలని గత విచారణ సందర్భంగా ఆదేశించడంతో.. డీఎస్పీ ప్రభాకర్, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కృష్ణ, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్ కోర్టుకు వచ్చారు. ప్రభుత్వం తరపున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. దర్యాప్తు అధికారులు రికార్డులతో పాటు సంక్షిప్త నివేదికను సమర్పించినట్లు చెప్పారు. ఈ క్రమంలో ధర్మాసనం జోక్యం చేసుకుని అధికారుల తనిఖీలపై డీఎస్పీని ప్రశ్నించింది. గత డిసెంబర్‌లో పరిశ్రమల శాఖ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించినట్లు బదులిచ్చారు. మరి ఇతర శాఖలు ఏం చేస్తున్నాయని ధర్మాసనం అడిగింది. ప్రమాదకర రెడ్ జోన్‌లోని పరిశ్రమల్లో పదుల సంఖ్యలో శాఖలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా, అది జరగలేదని తెలు స్తోందని చెప్పింది. పరిశ్రమ యాజమాన్యంపై చార్జిషీట్ దాఖలు చేస్తారు.. మరి అధికారుల మాటేమిటని ప్రశ్నించింది. ఈ కేసు విచారణలో సహకరించడానికి అమికస్ క్యూరీగా డొమినిక్ ఫెర్నాండెజ్‌ను ధర్మాసనం నియమించింది. ఘట నకు సంబంధించిన వివరాలు, పత్రాలను ఆయ నకు సమర్పించాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896